



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 239 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 17-12-2025 పేజీలు-8 | వెల: రూ. 5.00

# నేడు మూడో విడత పంచాయితీ సమరం



## ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- మధ్యాహ్నం కౌటింగ్.. వెంటనే ఫలితాల ప్రకటన
- నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

హైదరాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు.

-మిగతా 2 లో




## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

- పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి
- రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి
- సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సీఎం భట్టి

ఖమ్మం, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ

-మిగతా 2 లో



## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు

- నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ
- ఉద్యోగాలు ఇవ్వకుండా..ఉపాధి కూడా ఎత్తేస్తారా
- కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్
- పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి

న్యూఢిల్లీ,

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన

-మిగతా 2 లో

## హైదరాబాద్‌కు ఐఐఎంను

# ఇవ్వండి

### అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం

- టాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన

-మిగతా 2 లో








## ఐరాసలో పాక్‌ను ఎండగట్టిన భారత్

### ఇమ్రాన్‌ను జైల్లో పెట్టి.. మునీర్‌కు సర్వాధికారాలా..

- జమ్ముకశ్మీర్, లఢఖ్‌లు భారత్‌లో అంతర్భాగం, వాటిని విడదీయలేరు
- భారత్‌కు, దేశంలోని ప్రజలకు హానికలిగించడంపైనే పాక్ దృష్టి ఉంటుంది
- ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి హరీష్ పర్వతనేని

న్యూఢిల్లీ,

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో దాయాది పాకిస్థాన్ ను భారత్ మరోసారి ఎండగట్టింది. శాంతి గురించి బహిరంగంగా చర్చ సందర్భంగా జమ్ము కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్‌కు భారత్ గట్టిగా బదులిచ్చింది. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ను జైలుకి పంపి.. అతడికి విరోధి అయిన ఆసిమ్ మునీర్ (%జూంఅఎ వీబఅఐతీ%)కు సర్వాధికారాలు ఇచ్చిన ఘనత ఆ దేశానికే దక్కుతుందంటూ చురకలంటించింది.'లీడర్‌షిప్ ఫర్ పీస్' అనే అంశంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో బహిరంగ చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా పాక్ ప్రతినిధి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అంతేకాదు

-మిగతా 2 లో



## గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

- దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు
- కామారెడ్డి జిల్లా బాధితులకు కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్,డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా


- నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగింపు
- ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా
- వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం

-మిగతా 2 లో

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?



- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి.

-మిగతా 2 లో

## మస్క్ సరికొత్త రికార్డు..

- 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఘనత..!



న్యూఢిల్లీ,

అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు (600 దీఅశ్రీశ్రీఱశీఅ. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం.వచ్చే ఏడాది స్పేస్ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42% వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే

-మిగతా 2 లో

# నేడు మూడో విడత పంచాయితీ సమరం

మొదటి తరువాయి



ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

మొదటి తరువాయి



మొదటి తరువాయి

లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## ఐరాసలో పాక్‌ను ఎండగట్టిన భారత్

మొదటి తరువాయి

సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా నిలిపివేసిందంటూ ఆరోపణలు చేశారు. పాక్ వ్యాఖ్యలపై భారత్ ధీటుగా బదులిచ్చింది. ఈ మేరకు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి హరీష్ పర్వతనేని మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్, లఢఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, వాటిని విడదీయలేమని పునరుద్ఘాటించారు. భారత్‌కు, దేశంలోని ప్రజలకు హానికలిగించడంపైనే పాక్ దృష్టి ఉంటుందని విమర్శించారు.ఇక సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఎందుకు ముగించిందో కూడా ఈ సందర్భంగా హరీష్ పర్వతనేని వివరించారు. భారత్ 65 ఏళ్ల కిందట విశ్వాసం, సంకల్పం, స్నేహ స్ఫూర్తితో సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు. ఈ ఆరున్నర దశాబ్దాలుగా భారత్‌పై పాక్ మూడు యుద్ధాలు, వేలాది ఉగ్రదాడులకు పాల్పడి ఒప్పందాన్ని ఉల్లంఘించిందని మండిపడ్డారు. గత నాలుగు దశాబ్దాల్లో పాక్ జరిపిన ఉగ్రదాడుల్లో పదివేల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు.ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కూడా పర్వతనేని హరీష్ ప్రస్తావించారు. ఈ దాడిలో ఓ విదేశీయుడు సహా 26 మంది పౌరులు మరణించినట్లు గుర్తు చేశారు. అందుకే ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉన్న పాకిస్థాన్.. ఉగ్రవాదానికి మద్దతును ముగించే వరకూ ఈ ఒప్పందాన్ని నిలుపుదల చేస్తామని ప్రకటించినట్లు వివరించారు. పాక్ ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చిన భారత్ దాన్ని శక్తిమంతంగా ఎదుర్కొంటుందన్నారు. అంతటితో ఆగకుండా.. పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్యం, రాజకీయ పరిస్థితులను కూడా ఆయన ఎత్తిచూపారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను జైలుకు పంపి, అతనికి విరోధి అయిన ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ చేతుల్లో సర్వాధికారాలు పెట్టిందని విమర్శించారు. దీన్నిబట్టే ఆ దేశంలో ప్రజాస్వామ్యం ఎంత బలహీనంగా ఉందో, సైన్యం ఎలా రాజకీయ వ్యవస్థను నియంత్రిస్తుందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు.

## మస్క్ సరికొత్త రికార్డు..

మొదటి తరువాయి

168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ (Forbes) వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు.

# గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు

మొదటి తరువాయి

ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని



మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

మొదటి తరువాయి

ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ



విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

మొదటి తరువాయి

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

మొదటి తరువాయి



జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

### మోడీతో భేటీ అంశాలు

# బయటకు ఎలా వచ్చాయి?

మొదటి తరువాయి

ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సమద్ నవాబ్ సంతాప సభ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన అందరిని కలుపుకొని పోయే వ్యక్తి అని అన్నారు. పార్టీతో ఆయనకు విడదీయలేని బంధం ఉందని, పేద ప్రజల కోసం, వక్ బోర్డు ఆస్తుల కోసం పోరాడిన నాయకుడని గుర్తుచేశారు. నవాబ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. నగరంలో ఒక మార్గానికి "సమద్ నవాబ్ మార్గ్"గా నామకరణం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సెల్ సభ్యులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరుమార్పుపై గడ్డం వంశీకృష్ణ నిరసన

**పెద్దపల్లి, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని కేంద్ర నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. గాంధీ పేరు తొలగించడం రాజ్యాంగంపై దాడి అని ఆయన వ్యాఖ్యానించారు. పేదలకు ఉపాధి, గౌరవం, జీవన భద్రతను హామీ ఇచ్చిన ఈ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం దేశ ఆత్మపై దాడి చేయడమేనని అన్నారు. గాంధీ పేరు న్యాయం, శ్రమ, పేదవాడి ఆశకు ప్రతీక అని, స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తరువాత కూడా బీజేపీకి గాంధీ పేరు ఎందుకు భయం అని ప్రశ్నించారు. ఇది సంస్కరణ కాదు, రాజకీయ ప్రతీకారమని, చరిత్రను చెరిపేయాలనే ప్రయత్నమని వంశీకృష్ణ మండిపడ్డారు. గాంధీ విలువలను కాపాడేందుకు దేశం మొత్తం ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత




**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఇరుకుల్ల గ్రామంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం భాగంగా మహిళా సంఘాలు, పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్య వివాహం చేయడం లేదా ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఆడపిల్లలు 18 సంవత్సరాలు, అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిపితే మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయని, వారికి జన్మించే పిల్లలు కూడా ఆరోగ్యకరంగా ఉండరని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే 1098కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసు వర్కర్ ప్రియాంక, టీచర్లు రంగయ్య, ఉషావాణి, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్ సుజాతతో పాటు మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సన్మానం

**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రామడుగు మండలం కొరటపెల్లి గ్రామంలో మూడోసారి సర్పంచ్‌గా ఎన్నికైన మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీని మరింత బలపరిచేలా కృషి చేయాలని సూచించారు.



# పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన



**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఖర?నగడ్డ ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమం భాగంగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి దుర్దన పర్వీన్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమ్మాయి వివాహ వయస్సు 18, అబ్బాయి 21 సంవత్సరాలు నిండిన తరువాతే పెళ్లి జరగాలని, లేకపోతే చట్టపరమైన సమస్యలు, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఎక్కడైనా బాల్యవివాహం జరిగితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయిని స్వప్న, హెడ్‌మాస్టర్ నంది శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో జేన్ ఆస్టిన్ 250వ జయంతి




**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగంలో ప్రముఖ ఆంగ్ల రచయిత్రి జేన్ ఆస్టిన్ 250వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డా. విజయ ప్రకాష్ మాట్లాడుతూ ఆమె నవలా సాహిత్యంలో విశేష కృషి చేసి కుటుంబ వ్యవస్థను విరివిగా ప్రతిబింబించారని, విద్యార్థులు ఆమె రచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ ఆస్టిన్ రచనలు మధ్యతరగతి జీవన విధానాన్ని, మహిళల ఆర్థిక స్వావలంబనను, మానవతా విలువలను ప్రతిబింబించాయని, 'ప్రైడ్ అండ్ ప్రిజుడిస్' వంటి నవలలు తనకు విద్యార్థి దశలోనే ప్రేరణనిచ్చాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి రచయితల జీవితాలను అధ్యయనం చేసి భావితరానికి పునాదులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగ అధ్యాపకులు, పిజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నీ ఓటు – నీ గ్రామ అభివృద్ధి కోసం



**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గ్రామ ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై స్పష్టమైన సందేశం ఇచ్చిన సామాజిక సేవకుడు గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ద్వారా కల్పించబడిన ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ప్రతి ఐదేళ్లకు వచ్చే ఈ అవకాశాన్ని వినియోగించి సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడం ద్వారా సమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావచ్చని తెలిపారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లోనై ఓటు అమ్ముకోవద్దని, ఉపాధి కోసం ఎక్కడ ఉన్నా ఎన్నికల రోజు మాత్రం స్వగ్రామంలో ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటు వేయాలని కుమార్ పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి ప్రజల చేతుల్లోనే ఉందని, ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని ఆయన పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రలోభాలపై ఆందోళన




**హుస్నాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతుందని, విచ్చలవిడిగా డబ్బు పంపిణీ జరుగుతోందని బీసీ హక్కుల సాధన సమితి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనాచారి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాల్సినప్పటికీ, నోటా–ఓటు మార్పిడి, మద్యం, మటన్, చీరలు, సారెలు పంపిణీ ద్వారా ఓటును అంగడి సరుకుగా మార్చడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేసి, గెలిచిన తరువాత మరింత అక్రమ సంపాదనకు పాల్పడటం రాజకీయాలను వ్యాపారంగా మార్చిందని విమర్శించారు. ఎన్నికల కమిషన్, సంబంధిత అధికారులు ఈ దుశ్చర్యలను అరికట్టడంలో విఫలమయ్యారని, ఫలితంగా ప్రజాస్వామ్యం ధన స్వామ్యంగా మారి నిజాయితీ పరులు పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం తలెత్తకుండా ఓటర్లలో చైతన్యం పెంచి, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసి ప్రజలను అవగాహన కల్పించాలని ఎగ్గోజు సుదర్శనాచారి పిలుపునిచ్చారు.

# మూడవదశ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత



**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి.సైదాపూర్ మండలాల్లో 111 గ్రామపంచాయతీలకు 1034 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి మండలానికి ఏసీపీని కేటాయించి, సున్నితమైన కేంద్రాల్లో అదనపు బలగాలు మోహరించారు. వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లతో పర్యవేక్షణ చేపడుతున్నారు. మొత్తం 877 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్లలో ప్రచారం, గుంపులు, పార్టీ చిహ్నాలు నిషేధం. పోలింగ్ రోజున మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతి లేదు. బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరుగుతుందని, విజయోత్సవ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించినట్లు సీపీ స్పష్టం చేశారు. ప్రజలు, పార్టీలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కేంద్రం ప్రయత్నాలు



**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, యుపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదలకు భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం క్రమంగా బలహీనపరుస్తోందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా కనీస కూలీ రేట్లు పెంచే సోయి కూడా లేదని, పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని ఆయన పేర్కొన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా నిధులు కేటాయించడం వెనుక బీజేపీయేతర రాష్ట్రాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడం పేదలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో కాదని, తెలంగాణలోని కేంద్ర మంత్రులు, ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిట్టల రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్, మేకల నర్సయ్య, రమణా రెడ్డి, సుదర్శన్, మేరాజ్, మాసుం ఖాన్, తోట అంజయ్య, బషీర్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, అష్రఫ్, బత్తుల రాజ్ కుమార్, భారీ, సాయిరాం, ఉప్పరి అజయ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన




**హుజురాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్న నేపథ్యంలో హుజురాబాద్, వీణవంక మండలాల్లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి భోజన ఏర్పాట్లను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీంలకు, ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

## చివరి విడత పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



**జమ్మికుంట, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లాలో డిసెంబర్ 17న జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్‌లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.మంగళవారం ఈ కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సమస్యలు తలెత్తితే వెంటనే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, అధికారులు అప్రమత్తంగా ఉండి సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. చివరి విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆమె అన్నారు.ఈ సందర్శనలో ఆర్డిఓ రమేష్ బాబు కూడా ఉన్నారు.

## అజం జాహి మిల్లు కార్మికులకు భవనం నిర్మించాలని డిమాండ్




**వరంగల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: అజం జాహి మిల్లు కార్మిక భవన పునర్నిర్మాణంపై అఖిలపక్ష సమావేశం వరంగల్‌లో జరిగింది. గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల తరపున భవన స్థలంలో శంకుస్థాపన చేసినప్పటికీ, కార్మికుల కోసం భవనం నిర్మాణం జరగలేదని, వారికి కేటాయించాల్సిన ప్లాట్లపై కూడా స్పష్టత లేదని అన్నారు. మార్చి 31లోపు కార్మిక భవనం నిర్మాణం చేపట్టాలని, కలెక్టర్ ఆఫీస్ పక్కనున్న ప్రభుత్వ భూమిలో 318 మంది కార్మికులకు ఫ్లాట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి స్వయంగా భూమి పూజ చేసి నిర్మాణం ప్రారంభిస్తానని హెచ్చరించారు. కార్మికుల సహనాన్ని పరీక్షించే విధంగా స్థానిక ఎమ్మెల్యే వ్యవహరించకూడదని, గడువులోపు చర్యలు లేకపోతే అఖిలపక్షాలు తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతాయని నరేందర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీ సీతారామనాయక్, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, సంఘాల నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

# 3వ విడత ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**మంచిర్యాల, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మొదటి రెండు విడతలను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులు, ఈ విడతను కూడా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిపేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.డిసెంబర్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుండగా, మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నికలు జరుగుతాయి. చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు



ఎన్నికలు జరుగుతున్నాయి. 102 సర్పంచ్ స్థానాలకు 390 నామినేషన్లు వచ్చి, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వార్డు సభ్యుల స్థానాలకు 1,905 నామినేషన్లు వచ్చి, 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో 52,810 మంది పురుషులు, 54,075 మంది మహిళలు, 4 మంది ఇతరులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బందోబస్తు ఏర్పాట్లు చేసి, సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## అర్బన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిజామాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, టి యు ఎఫ్ ఐ డి సి ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం సుభాష్ నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై విస్తృతంగా సమీక్షించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం ప్రతి అధికారి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ ఈ.ఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బి డి.ఈ ప్రవీణ్, పబ్లిక్ హెల్త్ డి.ఈ నాగేశ్ రెడ్డి, ఏ.ఈ శివకృష్ణతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



పటాన్‌చెరు నియోజకవర్గంలో 13 జిహెచ్ఎంసీ డివిజన్లు ఏర్పాటు చేయాలని, డివిజన్ల విభజనలో ఉన్న లోటుపాట్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ అంజి రెడ్డి జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు.డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, పటాన్‌చెరు పరిధిలోని పలు మున్సిపాలిటీలను డివిజన్లుగా విభజించే క్రమంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆయన వివరించారు. పటాన్‌చెరు జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అదేల్లి రవీందర్, ఎడ్ల రమేష్, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొత్వాల్ ఆనంద కృష్ణ రెడ్డి, ఈర్ల రాజు, శంషాబాద్ రాజు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 34 మంది మావోయిస్టులు లొంగుబాటు



**బీజాపూర్ డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్, సీఆర్పీఎఫ్ డీఐజీ ఎదుట మంగళవారం 34 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 7 గురు మహిళలు 27 మంది పురుషులు ఉన్నారు. వారిపై మొత్తం రూ.84 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

## అభివృద్ధి పనులు, అవకతవకలపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ చర్యలు



**హనుమకొండ, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో రూ.2 కోట్లతో మంచి నీటి పైప్‌లైన్ నిర్మాణానికి, కాకతీయ కాలనీలో రూ.47 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్డు పనులకు మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మెరుగైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి కాలనీ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. పార్క్ స్థలాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని, ఎవరైనా కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.తరువాత ఆయన ది కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ కల్పలత సూపర్ బజార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్‌లో ఉన్న సిబ్బంది సంఖ్యకు తగ్గ హాజరు లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు, జీతాలు, డీజిల్ ఖర్చుల విషయంలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు వెంటనే రికార్డులను సీజ్ చేసి విచారణ చేపట్టాలని సూచించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక భవనం కబ్జాపై ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆగ్రహం



**వరంగల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అజం జాహి మిల్లు కార్మికుల భవనం కబ్జా అంశంపై అఖిలపక్ష నిరసనలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి భర్త ఎన్నికల్లో 70 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకున్నారని, ఆ డబ్బు తిరిగి సంపాదించుకోవడానికి అక్రమ కబ్జాలను అంగీకరించారని ఆరోపించారు.కార్మికుల కోసం నిర్మితమైన భవనం గత సంవత్సరం కబ్జాకు గురైందని, దీనిపై అఖిలపక్ష నేతలతో కలిసి నిరసన చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కులపై దాడి జరుగుతుందని, ఇది ప్రజా వంచన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రదీప్ రావు మాట్లాడుతూ, కార్మికుల పక్షమా లేక కబ్జాదారుల పక్షమా అన్నది ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి సంవత్సరం గడిచినా అమలు చేయకపోవడం కార్మిక కుటుంబాలను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం మేల్కొని చర్యలు తీసుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే కార్మికులతో కలిసి ఇళ్ల ముట్టడికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

# మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావును కలిసిన బిజెపి నేత ములుమూరి శ్రీనివాస్

**రామగిరి మండలం, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సెంటనరీ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్, కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు దోతుల సురేష్ కలిసి మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావును జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు కోసం నిర్వహించిన పాదయాత్రలో పార్టీ కార్యకర్తలు అహర్నిశలు కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు.



అలాగే రాజస్థాన్ మాజీ రాజ్యసభ సభ్యుడు అట్కిన్సన్ ఎంపీ లాడ్స్ నిధులతో రామగిరి కోట అభివృద్ధి కోసం మంజూరైన విషయాన్ని ప్రస్తావించారు. ములుమూరి శ్రీనివాస్ స్థానిక సమస్యలను విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణిలో అనేకమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నప్పటికీ వారికి కనీస వేతనం ఇవ్వడం లేదని, జేఎన్టీయూ కళాశాలలో విద్యార్థులకు సరైన బోధన సిబ్బంది, ఆధునిక సాంకేతిక సదుపాయాలు అందుబాటులో లేవని తెలిపారు. సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులను ఈ ప్రాంతంలో వినియోగించకుండా ఇతర నియోజకవర్గాలకు మళ్లించడం అన్యాయం అని ఆయన పేర్కొన్నారు. అలాగే పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని విద్యాసాగర్ రావును కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు దోతుల సురేష్ కూడా పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో బిజెపి అభ్యర్థుల సన్మానం



**జగిత్యాల, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాయికల్ మండలం కూర్మపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి అభ్యర్థులను రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి సన్మానించారు. సర్పంచ్ మేకల మల్లేష్, ఉపసర్పంచ్ పుల్ల లత-మల్లేష్, వార్డు సభ్యులు దాయాల మధుకర్, పుల్ల మల్లేశం, పుల్ల తిరుపతి తమ నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలవగా, శ్రావణి వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, రవీందర్, పుల్ల మల్లేశ్, అజి అంజయ్య, దాయాల చిన్నమల్లయ్య, దాయాల పెద్దమల్లయ్య, దాయాల మల్లేశం, సాంబ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



**సిద్దిపేట, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం కొండపాక, కుకునూరు పల్లి, కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు మండలాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ రోజు ఉదయం 7 గంటలకు మాక్ పోలింగ్ పూర్తి చేసి ఓటింగ్ ప్రారంభించాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ మొదలై ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించాలని, వీడియో గ్రఫీ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓలు చంద్రకళ, సదానందం, మండల ఎంపీడీవోలు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# చైతన్య స్కూల్ క్రీడా పోటీల్లో పుల్లూరి శ్రీనివాస్




**వరంగల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చైతన్య స్కూల్స్ వార్షిక క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రొఫెసర్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పుల్లూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చైతన్య స్కూల్ నర్సంపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల క్రమశిక్షణ, ఉన్నత విలువలు పెంపొందుతాయని, ప్రతిరోజూ ఒక గంట పాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలతో పాటు చదువు కూడా సమానంగా ముఖ్యమని, తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తోందని, అలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్స్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన






**గోదావరిఖని, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని పట్టణంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మంగళవారం తెల్లవారుజామునే పలు డివిజన్లలో పర్యటించారు. బైక్‌పై తిరుగుతూ ప్రజలను కలుసుకుని భవిష్యత్తుపై భరోసా కల్పించారు. ప్రజలతో చాయ్ తాగుతూ సరదాగా మాట్లాడి, వారి సమస్యలను విని పరిష్కార దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిక్కులవాడా, లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా వంటి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను సమీకరించామని, తాత్కాలిక ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# హెూంగార్డుల సమస్యల పరిష్కారానికి డిజిపి, అడిషనల్ డీజీని కలిసిన సంఘం నాయకులు




**హైదరాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల సంక్షేమ సంఘం నాయకులు ఈరోజు రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి, అడిషనల్ డీజీ హెూంగార్డ్స్ స్వాతి లక్రాని గౌరవపూర్వకంగా కలిసి హెూంగార్డుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. డిసెంబర్ 6న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన హెూంగార్డ్ ఆవిర్భావ దినోత్సవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, హెూంగార్డుల సంక్షేమానికి మరింత కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. హరిబాబు, ఎం. అశోక్ కుమార్ (సైబరాబాద్), జాయింట్ సెక్రటరీ నారాయణరెడ్డి (హైదరాబాద్)తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ ఓటు వివాదం







1132 ఎ.సి.-పి.ఎస్.-వరుస సంఖ్య: 26 - 18 - 872
ఓటరు పేరు :దండుగుల కృష్ణ దండుగుల
భార్య పేరు :దండుగుల మేఘన
వయస్సు :41 లింగము :M
ఇంటి నెంబర్. :2-101/30
ఎపిక్ YOJ9724253

1605 ఎ.సి.-పి.ఎస్.-వరుస సంఖ్య: 26 - 17 - 227
ఓటరు పేరు :దండుగుల క్రిష్ణ
తండ్రి పేరు :కె. ఆర్ ముత్తు
వయస్సు :42 లింగము :M
ఇంటి నెంబర్. :2-101/45
ఎపిక్ DLD2260016

**కొత్తపల్లి రూరల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కమాన్‌పూర్ గ్రామంలో ఓటర్ పేరు రెండు వార్డుల్లో నమోదు కావడంతో డబుల్ ఓటు వేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ కారణంగా ఆరో వార్డు అభ్యర్థి ఒక్క ఓటు తేడాతో ఓటమి పాలయ్యాడు. వివరాల ప్రకారం, దండుగల కృష్ణ అనే వ్యక్తి 5వ వార్డులో 1132 సీరియల్ నంబర్‌తో, అలాగే 6వ వార్డులో 1605 సీరియల్ నంబర్‌తో ఓటర్‌గా నమోదు అయ్యాడు. ఆయన ఐదో వార్డులో ఓటు వేయడమే కాకుండా ఆరో వార్డులో కూడా ఓటు వేశాడు. అంతేకాక ఆరో వార్డులో ఒక సర్పంచ్ అభ్యర్థికి పోలింగ్ ఏజెంట్గా కూడా ఉన్నాడు. ఈ అక్రమ ఓటు కారణంగా తాను ఓడిపోయానని ఆరో వార్డు అభ్యర్థి కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్‌లో నిర్లక్ష్యం చేసిన వారిపై, రెండు ఓట్లు వేసిన వ్యక్తిపై విచారణ జరిపి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరో వార్డుకు మళ్లీ ఎన్నిక నిర్వహించాలని అభ్యర్థించారు.


# అచ్చంపేటలో సనాతన ధర్మ పరిరక్షణ పోస్టర్ ఆవిష్కరణ



**అమ్రాబాద్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేటలో సనాతన ధర్మ పరిరక్షణ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. చలో అచ్చంపేట కార్యక్రమానికి నాంది పలికే ఈ ఆవిష్కరణలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పాల్గొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో సనాతన బోర్డే లక్ష్యంగా స్వామీజీలు, పీఠాధిపతులు, మఠాధిపతులు, మాతాజీలు, ధర్మ పరిరక్షకులు కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డిసెంబర్ 21న అచ్చంపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగింది. సనాతన ధర్మ పరిరక్షణ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ధర్మ పరిరక్షణకు తమ కృతనిశ్చయాన్ని వ్యక్తం చేశారు.

# కంటి ఆసుపత్రికి ఐడీబిఐ బ్యాంకు భారీ విరాళం

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐడీబిఐ బ్యాంకు వారు సిఎస్ఆర్ కింద 74,08,700 రూపాయల భారీ విరాళం అందజేశారు. ఈ నిధులను రెటీనా విభాగంలో నిర్మిస్తున్న మూడు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లకు, అలాగే అశోక్ ల్యాండ్ బస్ కొనుగోలుకు వినియోగించనున్నట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి మాట్లాడుతూ, కరీంనగర్‌లో ఇప్పటివరకు అందుబాటులో లేని రెటీనా, గ్లకోమా, మెల్లకన్ను వంటి ప్రత్యేక వైద్య సేవలను ఈ ఆసుపత్రి అందించనున్నదని చెప్పారు. ప్రతి గురువారం తెల్ల రేషన్ కార్డు కలిగిన 50 ఏళ్లు పైబడిన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెటీనా విభాగాన్ని సుమారు 5 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభిస్తున్నామని, ఇప్పటివరకు ఈ సేవలు కేవలం హైదరాబాద్‌లో మాత్రమే లభ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హెూల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. టి. మురళీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్ తదితరులు పాల్గొన్నారు.



IDBI BANK
CIN: L65190MH2004GOI148838

IDBI Bank Limited
Regd. Office : IDBI Tower, WTC Complex, Cuffe Parade, Mumbai - 400 005.
TEL : (+91 22) 6655 3355
(+91 22) 6655 3405, 3410, 3404
FAX : (+91 22) 2218 0411
Website : www.idbibank.in

IDBI Bank / CSPD / 2025-26 / 242 December 02, 2025

(In Duplicate)

To,
Shri Konda Venumurhty
Chairman
Lions Club of Karimnagar Charitable Eye Hospital,
Rekurthi,
Karimnagar District
Telangana – 505 451

Dear Sir,

**IDBI Bank CSR Initiative**
**CSR Support to Lions Club of Karimnagar Charitable Eye Hospital (LCKCEH), Rekurthi, Karimnagar, Telangana**

We refer to your proposal seeking CSR Support of ₹74,08,700/- for establishment of 3 modular operation theatres and purchase of Ashok Leyland 40+D Non –AC (2x2) Bus under Bank's CSR initiatives.

2. In this connection, we advise that, IDBI Bank under its CSR initiative, is agreeable, in principle, to extend CSR support of ₹74,08,700/- (Rupees Seventy Four Lakh Eight Thousand Seven Hundred Only) for establishment of 3 modular operation theatres, to expand surgical capacity and improve the quality of eye care services and purchase of Ashok Leyland 40+D Non-AC (2x2) Bus, to enable mobile eye care services for underprivileged communities in remote rural areas subject to the terms and conditions as mentioned at *Annexure*.

3. In case the terms and conditions (as indicated at *Annexure*) are acceptable to you, a duplicate copy of this letter duly signed by two authorised officials of Lions Club of Karimnagar Charitable Eye Hospital, may be returned, as a token of your acceptance within **30 days** from the date of receipt of this letter.

4. Please note that this communication should not be construed as giving rise to any binding obligation on part of IDBI Bank.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జాగృతి జనం బాట

**కరీంనగర్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జనం బాట కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మారిందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండు నెలల్లో పదకొండు జిల్లాల్లో ప్రజల సమస్యలను వినిపిస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జాగృతి బలోపేతానికి కవిత ముందుకు సాగుతున్నారని అన్నారు. ఐడిపిఎల్ భూములపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడం కవిత లేవనెత్తిన సమస్యకు ఫలితమని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం కవిత పోరాటం చేస్తున్నారని, దీనిని అడ్డుకోవడానికి కొంతమంది నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను మాత్రమే కాకుండా, ప్రతిపక్షం మరియు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నిస్తున్న కవితకు బడుగు బలహీన వర్గాల మద్దతు పెరుగుతోందని, జాగృతి త్వరలోనే రాజకీయ వేదికగా మారే అవకాశం ఉందని హరిప్రసాద్ అన్నారు. జనం బాటలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి తమ గోడును వినిపించడం కవితకు రాష్ట్ర నాయకత్వం వహించాలని కోరుతున్న సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాగృతి నాయకులు బూడిగ పరుశురాం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, కొత్తూరి రఘు, గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు



**ఉప్పునుంతల, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని మర్రిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ గ్రామంలో భద్రతా వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని ప్రధాన కేంద్రాలు, పోలింగ్ స్టేషన్ల వద్ద సిబ్బందిని మోహరించి, ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడేందుకు అదనపు పోలీస్ బలగాలను నియమించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నారు. గ్రామంలో రాత్రి పహారా, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా ఓటు వేయగలిగేలా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు కొనసాగిస్తున్నారు.

# గురుకులాలపై కొత్త కుట్ర

**- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బాబా శ్రీకృష్ణ**



**హైదరాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో గురుకులాల మూసివేత క్రమంలోనే ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ గురుకులాలు" అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బాబా శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ గురుకులాల నిర్వహణ భారమని చెప్పలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గురుకులాల నిర్వహణ ప్రభుత్వానికి భారం అవుతుందని చెప్పి వాటి పేరును మార్చి కొత్త పదాన్ని అందుకున్నారని ఆయన ఆరోపించారు. డాక్టర్ శ్రీకృష్ణ అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉంది. జిల్లాకు ఒక్క గురుకులం ఏర్పాటు చేసి అందులో అన్ని కులాలు, వర్గాలు తమ తమ రిజర్వేషన్లకు మాత్రమే పరిమితం చేయడం ద్వారా గ్రామీణ పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులను నాణ్యమైన విద్యకు దూరం చేయడమే అసలు ఉద్దేశమని ఆయన అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ గురుకులాలు కులాలకు, మతాలకు అతీతంగా ఉంటాయని చెప్పిన మాటలు అబద్ధపు ప్రచారమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జిల్లాలో ఒక్కో కులానికి, ఒక్కో వర్గానికి ప్రత్యేకంగా గురుకులాలు ఉన్నాయి. ఎస్సీలకు, బీసీలకు, మైనార్టీలకు, అలాగే బాలికలకు, బాలురకు వేర్వేరుగా గురుకులాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీనివల్ల ముఖ్యంగా బాలికలు, మైనార్టీ ప్రజలు, గిరిజనులు, ఆదివాసీలు ఉచితంగా చదువుకునే అవకాశం పొందుతున్నారు. కానీ కొత్త విధానంలో కేవలం 50 శాతం మాత్రమే ఆయా కులాల విద్యార్థులకు సీట్లు లభిస్తాయి. మిగిలిన వారు శాశ్వతంగా విద్యకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ శ్రీకృష్ణ అభిప్రాయం ప్రకారం, జరగవలసింది ఉన్న గురుకులాలకు పర్మనెంట్ భవనాలు, ఫర్నిచర్, రెగ్యులర్ ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, మంచినీటి సదుపాయం, నాణ్యమైన వైద్య సేవలు కల్పించడం. కానీ ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు వందల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పగిస్తూ, ప్రజా విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలు తమ ఓట్లతోనే ఈ అన్యాయానికి బుద్ధి చెప్పాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు రెండో విడత, మూడో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా సమాధానం చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమంపై శిక్షణా కార్యక్రమం




**హైదరాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్**

: రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, లేప్రసి సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లలితా దేవి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం డిసెంబర్ 18 నుండి 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలంలో ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను లేప్రసి వ్యాధి లక్షణాల కోసం పరీక్షించి, అనుమానం ఉన్నవారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని వివరించారు. ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డా. పాపా రావు, వ్యాధి వ్యాప్తి విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు. జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన, ప్రతిరోజు సర్వే నిర్వహణ, రిపోర్టుల తయారీ విధానం గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం మరింత సమర్థవంతంగా అమలవుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కడ్తాల్ పట్టణ అభివృద్ధికి కృషి

**-ఎమ్మెల్యే - కసిరెడ్డి నారాయణరెడ్డి**




**కడ్తాల్, డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

: కడ్తాల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి మరియు వివిధ వార్డుల నుండి ఎన్నికైన మెంబర్లు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య మరియు మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మా నాయక్, గార్లతో కలిసి కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించిన సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి మరియు వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కడ్తాల్ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన పలు అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు ఎన్నికైన ప్రతినిధులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలతో పాటు పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, అదే దిశగా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే కడ్తాల్ పట్టణాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మలే మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ వేణు పంతులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు జహంగీర్ అలీ, సత్యం యాదవ్, చెందోజి, క్యామ శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, రాఘవులు సలీం మరియు వార్డ్ మెంబర్లు మల్లయ్య, జాంగిర్ బాబా, కర్రోళ్ల రమేష్, చేగురి మహేష్, భానుకిరణ్, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, విజయ్ రాథోడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ లో పడిపూజతో పరవశించిన భక్తులు..

**-దీపాల మధ్య వెలిగిన అయ్యప్ప స్వామి**
**- మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**కడ్తాల్, డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

అయ్యప్ప స్వామి భక్తులతో పరివేష్టితమైన పడిపూజ మరియు ఇరుముడి కార్యక్రమం కొంగ్రు గాని బొడు తండా సర్పంచ్ శారదాబిక్కు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనల అనంతరం అయ్యప్ప స్వామికి పడిపూజ నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టే కార్యక్రమం భక్తిపూర్వకంగా కొనసాగిందని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో స్వాములు శరణుఘోషలు చేస్తూ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. గురుస్వామి బిక్కు నాయక్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోపి నాయక్, మాజీ సర్పంచులు శారదాబిచ్య నాయక్, లాయక్ అలీ, మూడ అశోక్, కొట్యా నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సు






**రంగారెడ్డి, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో కీలకమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్పీవీ) వ్యాక్సిన్ ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. జిల్లాలో స్త్రీలలో అధికంగా కనిపించే గర్భాశయ, నోటి మరియు జననేంద్ర క్యాన్సర్లను హెచ్పీవీ వ్యాక్సిన్ సమర్థవంతంగా నివారిస్తుందని వైద్యాధికారి తెలిపారు. ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించేందుకు నిర్ణయించింది. జిల్లాలోని 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు ఒక డోస్ చొప్పున కండరాలలో ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా యువ నేషన్ అధికారి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీస్ తదితరులు పాల్గొని వ్యాక్సిన్ ప్రాముఖ్యతను మరింతగా వివరించారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి






## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు మంగళవారం దేవరకొండలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలలో తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దూరంగా ఉండేలా ఏర్పాటు చేయాలని, సరైన వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లో ఒకేసారి ముగ్గురికి మించి ఓటర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ పూర్తయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించాలని ఆమె ఆదేశించారు. పోలైన బ్యాలెట్లతో పాటు పోలుకాని బ్యాలెట్లు కూడా కాపాడే బాధ్యత స్టేజ్-2 ఆర్‌ఓలపై ఉందని తెలిపారు. టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, వాటి ప్రక్రియను కూడా వివరించారు. కౌంటింగ్ కోసం అతిపెద్ద గదిని వినియోగించాలని, ఏజెంట్ల కోసం టేబుళ్ల మధ్య బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కౌంటింగ్ సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ఆలస్యం జరిగితే తప్పులకు ఆస్కారం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్‌పై సూచనలు చేశారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ సిబ్బందితో మాట్లాడి, బ్యాలెట్ బాక్సులను పరిశీలించారు. అంతకు ముందు ఆర్డీవో కార్యాలయంలో నేడు జరగనున్న మూడో విడత ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు, ఎంపిపిఓల నియామకంపై చర్చించారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి ఎన్నికల్లో స్వేచ్ఛాయుతంగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు, చిన్నంబావి, వీపనగండ్ల, పానగల్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులతో ఆయా కేంద్రాలకు తరలివెళ్లారు. మూడో విడతలో పెబ్బేరు మండలంలో 17 సర్పంచి, 141 వార్డు సభ్యులు, చిన్నంబావి మండలంలో 16 సర్పంచి, 139 వార్డు సభ్యులు, వీపనగండ్ల మండలంలో 14 సర్పంచి, 124 వార్డు సభ్యులు, శ్రీరంగాపూర్ మండలంలో 8 సర్పంచి, 77 వార్డు సభ్యులు, పానగల్ మండలంలో 26 సర్పంచి, 221 వార్డు సభ్యులు వెరసి మొత్తం 81 గ్రామ సర్పంచి, 702 వార్డు సభ్యుల ఎన్నికలకు బుధవారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ భద్రత కల్పించామని, ఫ్లయింగ్ స్క్వాడ్ నిరంతర నిఘా పెడుతుందని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. తుది విడత పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు 968 ప్రిసైడింగ్ అధికారులు, 1271 ఓ.పి.ఓలు వెరసి 2239 మంది పోలింగ్ సిబ్బంది మంగళవారం మెటీరియల్ తీసుకొని ఆయా కేంద్రాలకు తరలివెళ్లారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు పెబ్బేరు మండలంలో, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ వీపనగండ్ల మండలంలో, ఆర్డీవో సుబ్రమణ్యం చిన్నంబావి మండలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షించారు. తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# చరికొండ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**-పాల్గొన్న టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**కడ్తాల్, డిసెంబర్ 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మండలంలోని చరికొండ గ్రామంలో సర్పంచ్ అద్దాల మహేందర్, ఉపసర్పంచ్ బలవంత రెడ్డి, వార్డు సభ్యులు సాప మంజుల, కొత్తపెల్లి రజిత, కొప్పుల బాలమణి, ఈర్లపల్లి మహేష్,పోలే దర్గయ్య, కంది కంటి బాలకృష్ణ గౌడ్, కాంక్టేకర్ శ్రీనివాస్ ఇతర నాయకులు ఆంజనేయులు గౌడ్, గౌర లక్ష్మయ్య,జెల్ల రాజేష్,నీలాల వెంకటయ్య, నీలాల మహేష్, మహేందర్,శేకర్ ను మంగళవారం పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

# ఎచ్ఎంటి కార్మికుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ చర్చ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన హైదరాబాద్ ఎచ్ఎంటి కంపెనీ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ డిసెంబర్ 16న ఎచ్ఎంటి జిటిఎం షహీన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిపారు. గత వారం లోక్‌సభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్‌లతో కలిసి కేంద్ర మంత్రివర్యులు కుమారస్వామి గారిని కలసి దేశవ్యాప్తంగా ఉన్న ఎచ్ఎంటి కార్మికుల రివైవల్, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు, ఆన్ రోల్ ఎంప్లాయిస్ సమస్యలను ప్రస్తావించిన విషయాన్ని ఈరోజు వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన వివరించారు. అదేవిధంగా, ఎచ్ఎంటి ఉద్యోగుల ప్లాట్ల సమస్యను త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ జీ, జాయింట్ సెక్రటరీ చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కలిసి పని చేయాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి,డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మొదటి, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి నిత్యం కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సవాయిగూడెం, మెంటేపల్లి, కాశీనగర్, చిమనగుంటపల్లి, తూర్పు తాండ, పెద్దతాండ -డి, నాచహళ్లి, దత్తాయపల్లి, పెద్దగూడెం తండా, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించి అభినందించారు. అలాగే వెంకటాపురం, గౌరీదేవిపల్లి, కిష్టగిరి, అప్పయిపల్లి గ్రామాల్లో గెలుపొందిన వార్డు సభ్యులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రావిచేడు గ్రామ సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులకు సన్మానం



**కడ్తాల్, డిసెంబర్ 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కడ్తాల్ మండల పరిధిలోని రావిచేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు విజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు రాష్ట్ర నాయకులు మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను కలుసుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఉప్పల వెంకటేష్ గారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని కొత్తగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్,వార్డు సభ్యులకు అభినందనలు తెలిపిన వన్నాల వెంకట రమణ



**వర్ధన్నపేట, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇటీవల గెలుపొందిన సర్పంచ్,వార్డు సభ్యులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అభినందనలు తెలిపారు. ఐనవోలు మండలం పంతిని బీజేపీ సర్పంచ్ గా రామ్ భూపాల్ (కన్నయ్య),
3వ వార్డు మెంబర్ గుంటి రజిత,
4వ వార్డు మెంబర్ కళ్లేపు రాఘవీర్,
5వ వార్డు మెంబర్ సాంబరాజు ,
6వ వార్డు మెంబర్ పొన్న వాసవి,
7వ వార్డు మెంబర్ ముంజ రజిత,
8వ వార్డు మెంబర్ అమీర్ పాషా ,
10 వ వార్డు మోడెం మహేందర్ లు విజయం సాధించారు.ఈ సందర్భంగా బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వల్ల వెంకటరమణ సర్పంచ్ వార్డు సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడంలో సఫలమయ్యారు. దీనికి అభ్యర్థుల చరిష్మ కూడా తోడుకావడం పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది.
కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే గ్రామాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ ప్రాబల్యం మరింత పెరగడం ఖాయమనీ అన్నారు.

## అడ్వకేట్ కరుణారావుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఫెల్లోషిప్ అవార్డు

-మారుమూల ప్రాంతం నుండి ఢిల్లీ స్థాయిలో అవార్డు అందుకున్న కరుణారావు
-అడ్వకేట్ కరుణా రావుకి అభినందనల వెల్లువ





**న్యూఢిల్లీ, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
2025- భారతీయ దళిత సాహిత్య అకాడమీ దళిత రచయితల 41వ జాతీయ సమావేశంలో అడ్వకేట్ కరుణారావుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఫెల్లోషిప్ అవార్డు 2025 ప్రదానం చేసింది. రమణారెడ్డి పాలెం గ్రామం, ముండ్లమూరు మండలం ,ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన సింగయ్య కుమారుడు అడ్వకేట్ కరుణారావు పదమూడు సంవత్సరాలు పైగా హైదరాబాద్లో న్యాయవాద వృత్తిలో ఉన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల యువత సాధికారత కోసం కృషి చేస్తున్నారు. అతని కృషి ఫలితంగా 450 మందికి పైగా యువతీయువకులు లబ్ది పొందారు. ఈ సందర్భంగా కరుణారావు తన కుటుంబానికి తల్లిదండ్రులకు, ముఖ్యంగా తన తండ్రికి, మార్గదర్శకులకు, ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, బెంగళూరు డైరెక్టర్ ఎఫ్ ఆర్. సెల్వరాజ్ ఎస్జె యూనిట్ హెడ్.ఫర్. ఫ్రాన్సిష్ బాలరాజ్ ఎస్ జె, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ గుర్తింపు నాది మాత్రమే కాదు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వారందరికీ చెందుతుంది అని అన్నారు. భవిష్యత్తులో కూడా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని కరుణారావు ప్రతిజ్ఞ చేశారు. మరిన్ని గ్రామాలకు చేరువై, అక్కడి ప్రజల్లో అవగాహన పెంచి, సమానత్వం సాధించేందుకు కృషి చేస్తాను అని అన్నారు. ఈ అవార్డు కరుణారావు సామాజిక సేవకు, యువత సాధికారత కోసం చేస్తున్న కృషికి తార్కాణమని మేధావులు అభినందిస్తున్నారు.

## ఢిల్లీలో గాలి నాణ్యతలు వెరీపూర్



**న్యూఢిల్లీ డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు మంగళవారం వెరీ పూర్ కేటగిరిలోనే నమోదయ్యాయి. సోమవారం ఎక్యూఐ తీవ్ర ప్రమాదకరస్థాయి వద్ద నమోదయ్యాయి. మంగళవారానికి కొంత మెరుగుదల కనిపిస్తుంది. ఈరోజు ఢిల్లీలో ఎక్యూఐ 377 వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 'వెరీ పూర్' కేటగిరీలో వర్గీకరించింది. సోమవారం 498 ఎక్యూఐ నమోదైంది. ఢిల్లీలో పంజాబి బాగ్, ఆనంద్ విహార్ వంటి ప్రాంతాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదవుతూ గాలి నాణ్యతలు తీవ్ర ప్రమాదక

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు





-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.
-గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు.
-పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.
-సమస్యత్మాక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత.
-విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.

**దేవరకొండ డిసెంబర్ 16. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్ పి తెలిపారు. దేవరకొండ పట్టణంలో సిబ్బందికి ఎన్నికల విధులపై బ్రీపింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ..రేపు 17వ తేదీన మూడో విడత దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ, చింతపల్లి,కొండమల్లేపల్లి, డిండి,చందంపేట, గుడిపల్లి, గుర్రంపోడు, నేరేడుగొమ్ము, పి.ఏ పల్లి, మొత్తం 09 మండలాల్లోని 269 గ్రామ పంచాయితీలలో 2206 పోలింగ్ కేంద్రాలలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డి ఎస్ పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.
గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్ పి సూచించారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.
ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల విధులలో సిబ్బంది చేయవలసినా, చేయకూడని విధుల గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి నిబద్ధతతో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఏవైనా సమస్య తలెత్తినట్లైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ వ్యక్తికి గాని, పార్టీకి గాని మద్దతు ఇచ్చినట్లు దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# కట్ర్యాల బిజెపి సర్పంచ్ రమ్య గెలుపు దేశానికి ఆదర్శం

-సర్పంచ్ రమ్య కు శుభాకాంక్షలు తెలిపిన వన్నాల వెంకట రమణ



వర్ధన్నపేట, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్): వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ సర్పంచ్ బీజేపీ బలపరిచిన రాయపురం రమ్య గెలుపు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కట్ర్యాల గ్రామ బీజేపీ సర్పంచ్ రాయపురం రమ్యను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ జన్ సంఘ్ ఆవిర్భావం నుండి వర్ధన్నపేట నియోజకవర్గం బీజేపీ పార్టీకి కంచు కోటగా ఉన్న విషయం తెలిసిందే, అలాంటి వర్ధన్నపేట నియోజకవర్గం కట్రియాల గ్రామంలో ఒక్కపుడు గుజ్జ యాదగిరి సర్పంచ్ గా ఎన్నికై బలమైన బీజేపీ అభ్యర్థి గా నిలిచారు.తదనంతరం రాష్ట్రంలో నెలకొన్న వివిధ కారణాల వల్ల బీజేపీ క్యాడర్ ఉన్నపటికీ వర్ధన్నపేట నియోజకవర్గం లో రెండు సార్లు బీజేపీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వర రావు గెలిచినప్పటికీ వివిధ కారణాల చేత క్యాడర్ బలంగా ఉన్న విజయం దిశగా వెళ్లలేకపోయింది. కానీ ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్టి రిజర్వేషన్ గా ఉన్న కట్రియాల గ్రామంలో రాయపురం రమ్య ఒక చదువుకున్న యువతి, ఎస్టీ మహిళ గా, ఒక్క రూపాయి కూడా ఓటరుకు ఇవ్వకుండా యువతతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాలకు మరియు దేశ హితం కోసం చేసే వివిధ పథకాలను గ్రామ ప్రజలకు వివరించి, వారిని ప్రతి ఒక్క ఓటరుకు, ఓటుకు నోటు పంపిణీ చేసే దాష్ఠిక సంప్రదాయాన్ని పక్కన పెట్టీ. తనను నమ్మి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తానని హామీ ఇచ్చి, గడప గడపకు వెళ్లి ప్రతి ఓటరును కలిసి గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా అని మాట ఇచ్చి , ప్రజల అభిమానంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి ఈ పంచాయితీ ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఒక మహిళ రాయపురం రమ్య విజయం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యాన్ని గురిచేసింది అన్నారు. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ , బి.ఆర్.ఎస్ పార్టీలు మద్యం, డబ్బులు విచ్చల విడిగా పంపిణీ చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఓటరు కు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీలను అధికమించి గెలిచిన తీరును యావత్ ప్రజాస్వామ్యంలో ఒక చరిత్ర గా సర్పంచ్ రమ్య నిలిచిపోయిందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను, పేద ప్రజలకు వారు చూపించే ప్రేమను, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయానికి నాంది పలికిన గ్రామ యువత కు, ఓటర్లకు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాదాభివందనాలు, ధన్యవాదములు తెలిపారు.

# ప్రజల కోసం నీ ప్రాణాలను పణంగా పెట్టావు..

బోండీ బీచ్ హీరోని పరామర్శించిన ఆస్ట్రేలియా ప్రధాని

**న్యూఢిల్లీ : డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆస్ట్రేలియ లోని సిడ్నీ నగరం లో యూదులపై ఉగ్ర దాడి ఘటన యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక దాడి సమయంలో అహ్మద్ అల్ అహ్మద్ అనే వ్యక్తి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉగ్రవాదులకు ఎదురెళ్లి గాయపడిన విషయం తెలిసిందే.ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అహ్మద్‌ను ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనెస్ పరామర్శించారు. అహ్మద్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోని ప్రధాని అల్బనెస్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 'అహ్మద్.. నువ్వు హీరోవి. ఉగ్రవాదుల నుంచి అమాయక ప్రజలను కాపాడేందుకు నీ ప్రాణాలను పణంగా పెట్టావు. ప్రతి ఆస్ట్రేలియన్ తరఫున నీకు ధన్యవాదాలు' అని వీడియోకి క్యాప్షన్ జతచేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.ఈ నెల 14న బోండి బీచ్‌లో ఉగ్రదాడి సమయంలో అహ్మద్ తన స్నేహితుడితో కలిసి కాఫీ షాప్‌లో కాఫీ తాగుతున్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే భయంతో బయటికి పరుగులు తీశారు. అక్కడ మారణహోమం జరుగుతుండటాన్ని చూసి అహ్మద్ చలించారు. ఇంట్లో విషయం చెప్పమని స్నేహితుడికి చెబుతూ ఉగ్రవాదిపై దాడి చేశాడు. ప్రాణాలు పోతాయని తెలిసి కూడా తెగింపు ప్రదర్శించాడు. ఈ క్రమంలో అతడికి గాయాలయ్యాయి.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...

**మహబూబాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ ) అమలు..
పోలింగ్ నిర్వహణకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రతను కల్పిస్తున్నామని,
విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని అన్నారు.మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, కురవి, సీరోల్, మరిపెడ, గంగారం, కొత్తగూడ మండలాలలో మూడవ విడత గ్రామ పంంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా (05) డిఎస్పీలు, (15)సీఐలు, (50) మంది ఎస్.ఐలు సుమారు 1000సిబ్బందితో పకడ్బందీ భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. ప్రతి మండలానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్,



హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన,రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగార్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, అల్లర్లు సృష్టించిన ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వారి పైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని ఐదుగురు అంతకంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైల్వే మెగా డిపో సాధన కోసం ఆందోళన...




**మహబూబాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ జిల్లాకు మంజూరైన రైల్వే పీరియాడికల్ ఓవర్ హోలింగ్ (పీ.ఓ.ఎచ్)... రెగ్యులర్ ఓవర్ హోలింగ్ (ఆర్.ఓ.ఎచ్ ) మెగా మెయింటెనెన్స్ డిపో ను మరో ప్రాంతానికి తరలించే కుట్రలను నిరసిస్తూ మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో అఖిల పక్ష ... ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ .... మానవహారంతో ఆందోళన నిర్వహించారు. మహబూబాబాద్ లోనే మెగా మెయింటే నెన్స్ డిపో ను ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కోకన్వీనర్ మైస శ్రీనివాస్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం 908 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో మహబూబాబాద్ జిల్లా కు మంజూరు చేసిన మెగా మెంటెనేన్స్ డిపో ను మరో ప్రాంతానికి తరలించే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. మెగా డిపో ను తరలిస్తే ఈ ప్రాంతం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మెగా డిపోను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులే బాధ్యత వహించాలని, డిపో తరలించే కుట్రలను అడ్డుకొని ఈ ప్రాంతం లోనే డిపో ఏర్పాటుకు చొరవ చూపాలని లేని యెడల ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు సమాధులు కడుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ఈ ప్రాంతంలో నే మెగా డిపో ఏర్పాటుకు ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## మూడో విడత ఎన్నికల పర్యవేక్షణ



**మహబూబాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న ఆరు మండలాల్లో మంగళవారం ఎన్నికల పరిశీలకులు విస్తృతంగా పర్యటించారు. జనరల్ పరిశీలకుడు మధుకర్ బాబు, వ్యయ పరిశీలకుడు కూచిపూడి జీ.శ్రీనివాస్ డోర్నకల్, గంగారం, కొత్తగూడ, సిరోలు, కురవి, మరిపెడ మండలాల్లో పోలింగ్ ఏర్పాట్లను సమీక్షించారు.ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించి, సిబ్బందికి ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లా యంత్రాంగం కల్పించిన వసతులను తనిఖీ చేశారు. విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతి, రవాణా, కౌంటింగ్ వంటి అంశాల్లో ఎక్కడా లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్వోలు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు.వ్యయ పరిశీలకుడు జీ.శ్రీనివాస్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత ఎంపీడీవోలు, తహసీల్దారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలి

-జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ...



**మహబూబాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలంటే లోక్ అదాలత్ వేదికను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం సాయంత్రం న్యాయమూర్తి బీమా కంపెనీ అధికారులు మరియు న్యాయవాదులతో దృశ్య మాధ్యమం ద్వారా సమావేశం నిర్వహించారు. ఈనెల 21న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రమాద బీమా కేసులను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న కేసులను గుర్తించి లోక్ అదాల ద్వారా పరిష్కరించాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లయితే కక్షిదారులకు డబ్బు సత్వరంగా అందటంతో పాటు భీమా కంపెనీ వారికి వడ్డీ లాభం చేకూరుతుందన్నారు. ఉభయ పక్షాలకు ప్రయోజనకరమైన లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు.


## బలమైన గాలులు.. నేలకూలిన స్టాట్యూ అఫ్ లిబర్టీ..



**న్యూఢిల్లీ డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బ్రెజిల్ ని బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ అఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది.దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృష్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

## ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం


పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే.. నో పెట్రోల్..




**న్యూఢిల్లీ డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా రాజధాని నగరంలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 500గా నమోదైంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు కఠిన చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపొద్దని ఆదేశించింది. బీఎస్-6 కంటే తక్కువ ప్రమాణాలు ఉండే ఢిల్లీయేతర ప్రైవేట్ వాహనాలను రాజధానిలోకి అనుమతించబోమని ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ స్పష్టం చేశారు. డిసెంబర్ 18 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. శీతాకాలంలో కాలుష్య స్థాయిలు దశాబ్దకాలంలో చాలావరకూ ఒకే విధంగా ఉన్నాయని తెలిపారు.

## చట్టాలను పాటించాలి

- మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



**మహబూబాబాద్, డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని కొత్తపేట, నామాలపాడు లో గల ఇటుక బట్టీలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ ఇటుక బట్టీలను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. ఛత్తిసగడ్, ఒడిశా రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇటుక బట్టి లలో పనిచేస్తున్న కూలీల పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. పొట్టకూటి కోసం వలస కూలీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చారని వారి భద్రత బట్టి యజమానులదే అన్నారు. బట్టిల లో కూలీల చేత వెట్టిచాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు కచ్చితంగా పాటించాలన్నారు. ఇటుక బట్టిలలో పనులు చేస్తున్న కూలీలతో చట్టవిరుద్ధంగా పనులు చేపించదకూడదన్నారు.కూలీలకు వారికీ చట్ట పరంగా కనీస వేతనం చెల్లించాలని, నిర్బంధ కూలీలు గా వారిని భావించి వారితో బలవంతంగా రాత్రి పగలు కూడా నిర్నీత సమయం లేకుండా పని చేపించడం చేయకూడదు అన్నారు. వారికీ కనీస అవసరాలు అనగా త్రాగునీరు, సరైన వసతి, ఆసుపత్రి, మరియు కూలీల పిల్లలకు చదువుకోవడానికి కనీస ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఉచిత న్యాయ సహాయాన్ని గురించి వివరించిన న్యాయవాది అవసరమైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ ను సంప్రదించి ఉచిత సేవలు పొందవచ్చు అన్నారు.

## సోనియా, రాహుల్‌గాంధీలకు ఊరట



**న్యూఢిల్లీ డిసెంబర్ 16(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్‌ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్‌ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. నేషనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.



## గ్లామర్ తో అల్లాడిస్తున్న నభా నటేష్




# సన్నీ డియోల్, వరుణ్ ధావన్ 'బోర్డర్ 2' టీజర్ విడుదల

1997 నాటి ఐకానిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'బోర్డర్ 2'. ఈ సీక్వెల్‌లో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్‌జిత్ దోసాంజ్ , అహన్ శెట్టి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు అనురాగ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.ఈ టీజర్‌లో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ తన పాత మేజర్ కుల్‌దీప్ సింగ్ పాత్రలో తిరిగి కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. "మీరు ఆకాశం నుంచో, భూమి నుంచో, సముద్రం నుంచో ఎక్కడి నుంచి చొరబడాలని ప్రయత్నించినా, మీకు ముందు ఒక హిందుస్తానీ సైనికుడు నిలబడి కనిపిస్తాడు. కళ్లలోకి కళ్లు పెట్టి, ధైర్యంగా నిలబడి, దమ్ముంటే రండి, ఇదిగో హిందుస్థాన్ ఇక్కడే ఉంది అంటాడు". అంటూ టీజర్‌లో సన్నీ డియోల్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. టీజర్ చివర్లో, సన్నీ డియోల్ తన సైనికులను ఉద్దేశించి "మీ నినాదం ఎక్కడిదాకా వినిపించాలి?" అని అడగగా, వారు గట్టిగా "లాహోర్ దాకా!" అని జవాబివ్వడం హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం కూడా 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కించినట్లు మేకర్స్ తెలిపారు.



# అవ్వన్నీ పుకార్లే ఎవ్వరూ నమ్మొద్దు..!

### క్లారిటీ ఇచ్చిన నాని హీరోయిన్

క్యూట్ బ్యూటీ మెహ్రీన్ పిర్జాదా. నాని హీరోగా నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ సినిమాలో తన క్యూట్ నెస్‌తో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మహానుభావుడు, రాజా ది గ్రేట్ సినిమాలతో హిట్స్ అందుకుంది. జవాన్, పంతం, కవచం సినిమాలతో ఫ్లాప్స్ అందుకుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన F2, F3 సినిమాలతో హిట్స్ అందుకుంది. ఇదిలా ఉంటే కెరీర్ పీక్ లో ఉండగానే.. 2021లో అదంపూర్ ఎమ్మెల్యే కుల్దీప్ బిష్ణోయ్ కుమారుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భజన్ లాల్ మనవడు భవ్య బిష్ణోయ్‌తో మెహ్రీన్ నిశ్చితార్థం జరిగింది.ఇది జరిగిన కొన్ని నెలలకే ఈ ఇద్దరూ పెళ్లి క్యాన్సిల్ చేసుకున్నారు. ఆతర్వాత సోషల్ మీడియాతో బిజీగా గడిపిన మెహరీన్. 2023లో చిరంజీవ్ మక్వానాతో నిశ్చితార్థం చేసుకుందని. ఇటీవలే ఈ ఇద్దరూ హైదరాబాద్ లో సీక్రెట్ గా పెళ్లి చేసుకున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దాంతో అందరూ మెహ్రీన్ కు నిజంగానే పెళ్లి చేసుకుందా.? అని షాక్ అవుతున్నారు.దాంతో తన పెళ్లి పై వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది. పెళ్లి పై వస్తున్న వార్తల్లో నిజం లేదని.. అవ్వన్నీ అసత్య ప్రచారాలని తెలిపింది మెహ్రీన్.ప్రస్తుతం మెహ్రీన్ సినిమాల కోసం ఎదురుచూస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ రేంజ్లో అందరు ఆరబోస్తుంది. ఎక్కువగా వెకేషన్స్ తోనే గడుపుతుంది ఈ అమ్మడు. అందం అభినయం ఉన్నా మెహ్రీన్ కు ఎందుకు అవకాశాలు రావడం లేదు అని అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. మెహ్రీన్ తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే మెహ్రీన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. గ్లామర్ లుక్ లో అదరగొట్టింది మెహరీన్. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు




# శివన్న - ఉపేంద్రల మెగా మల్టీస్టారర్.. '45' ట్రైలర్ విడుదల


కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45' (45). ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్‌ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొందినట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.

# ఆ సినిమాలన్నీ ఒకెత్తు పరాశక్తి ఒకెత్తు..



ఈ మధ్య కాలంలో పెద్దగా ఆడిన సినిమాలేవీ శ్రీలీలకు లేవు. కానీ ఆమెకు అవకాశాలు మాత్రం అంతకంతకూ పెరుగుతున్నాయి కానీ తగ్గడంలేదు. తెలుగుతోపాటు తమిళంలోనూ ఆమె నిదానంగా బిజీ అయిపోతున్నది. ఆమె నటించిన తమిళ పానిండియా సినిమా 'పరాశక్తి' ఈ సంక్రాంతికి విడుదల కానున్నది. శివకార్తికేయన్ హీరోగా సుధా కొంగర రూపొందించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో శ్రీలీలది కీలక పాత్ర అట. ఈ పాత్ర గురించి రీసెంట్‌గా ఓ తమిళ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా మాట్లాడింది శ్రీలీల.దొక్కుకోవడానికి కొన్ని సినిమాలు చేస్తాం. ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడానికి కొన్ని సినిమాలు చేస్తాం. ఇన్నాళ్లూ నిలదొక్కుకోవడానికే సినిమాలు చేశాను. తొలిసారి నిలిచిపోయే సినిమా చేస్తున్నాను. అదే 'పరాశక్తి'. నా సినిమాలన్నీ ఒకెత్తు. రానున్న 'పరాశక్తి' ఒకెత్తు. 60ల్లో జరిగే కథ ఇది. అప్పటి మధ్య తరగతి అమ్మాయి పాత్ర నాది. నా పాత్రను సుధా కొంగర అద్భుతంగా డిజైన్ చేశారు. పాతకాలం హీరోయిన్లను చూసిన ఫీల్ నా పాత్రను చూస్తే కలుగుతుంది. ఆహార్యం, ప్రవర్తన కూడా అలాగే ఉంటుంది. సంఘర్షణలతో కూడుకున్న పాత్ర నాది. నటిగా నన్ను మరోమెట్టు పైన నిలబెట్టే సినిమా ఇది' అంటూ ఆనందం వెలిబుచ్చింది శ్రీలీల.

# గ్లామర్ లుక్‌లో ప్రియాంక మోహన్



అందాల ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటి ప్రస్తుతం వరస సినిమాలో దూసుకెళ్తుంది. తన అద చందాలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ప్రియాంక మోహన్ నవంబర్ 20,1995న బెంగళూరులో జన్మించింది. ఈ అమ్మడు తండ్రి అరుళ్ మోహన్ తమిళనాడులో గొప్ప బిజినెస్ మ్యాన్.ఇక ఈ చిన్నది నాని సరసన గ్యాంగ్ లీడర్ మూవీతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యింది. ఈ మూవీతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన నటన అందంతో అందరి మనసు దోచుకుంది.టాలీవుడ్‌లో వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తున్న ముద్దుగుమ్మ ప్రియాంక మోహన్, ఈ బ్యూటీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఓజీ సినిమాలో నటించి మెప్పించింది. ఈ మూవీతో మంచి హిట్ అందుకుంది.ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో నటిస్తూ, ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ మాత్రం సమయం ఉన్నా కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ కట్టిపడేస్తుంది.